Regd. No. H. Nb. 82. 12 పేజీలు 75 పైసలు 10-2-1984 శుక్రవారం

Grams: XEROX
జెరాక్స్
( ఫొటోస్టాట్ )
ఫొటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల జాబితాలు, ప్రాంసరీనోట్లు, డైరెక్టరీలు, ప్లానులు తదితరాలు గ్రాముల కాపీలు తీసి యివ్వబడును.
Rtn. ఎ. వి. హరిబాబు
రాజా థియేటర్ దగ్గర - నెల్లూరు
ఫోన్: 3649

# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 55 సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 6

రాజేశ్వరి స్టీల్స్
హోల్‌సేల్ ఇనుపవ్యాపారము
డీలర్స్ : రాశి సిమెంటు
పాతపోస్టాఫీసురోడ్, సిరాజుమార్ ప్రక్కన
నెల్లూరు - 524 003
ఫోన్: Off. 3732-5727
మావద్ద బార్ స్టీల్స్, ఆంగ్లేరులు, రౌండ్స్, సిమెంటు హోల్‌సేల్‌గా సరసమైన ధరలకు లభించును, వెంటనే సంప్రదించండి.

పార్లమెంట్ ఎన్నికలలో 'తెలుగుదేశం' పార్టీకి మెజారిటీరాకపోతే

# ప్రభుత్వాన్ని రద్దుచేస్తారని మంత్రులే భయపడ్తున్నారు!

మండలాలు ఏర్పాటుచేస్తూ తెలుగు దేశం ప్రభుత్వం తన పునాదులను తానే కదుల్చుకుంటున్నదనే అభిప్రాయం ప్రస్తుతం రాజకీయవర్గాలలో ప్రస్ఫుటంగా వ్యక్తమవుతున్నది. విజయవాడలో

### హైదరాబాదు లేఖ

కాంగ్రెస్ సదస్సు విజయవంతంగా జరిగిన తర్వాత ఈ వాదనకు మరింత బలం చేకూరింది. ఒంటెత్తు పోకడలతో తీసుకుంటున్న చర్యలవల్ల ముఖ్యమంత్రి రోజురోజుకు సమస్యల వలయంలో లోతుగా కూరుకుపోతున్నారని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. మాజీముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఊహించినట్లుగా బ్రహ్మప్రళయంవచ్చినా రాకపోయినా ముఖ్యమంత్రి మాత్రం శీఘ్రగతిన ప్రజాదరణను కోల్పోతున్నారనేది యధార్థమనేవిషయాన్ని తెలుగు దేశం పార్టీవారే ఒప్పుకుంటున్నారు.

అధికారంలోకివచ్చి సంవత్సరం గడిచిపోయినప్పటికి ఎన్. టి. రామారావుకు రాష్ట్రపరిపాలనా వ్యవహారాలపై పట్టుచిక్కకపోవడమేగాక ఒక అవగాహన కూడా ఏర్పడలేదు. దీనిని ఆసరాగా తీసుకొన్న ఒకవర్గంవారు కొందరు ముఖ్యమంత్రి చుట్టూచేరి ఆయనకు తప్పుడు సలహాలు ఇస్తున్నందువల్ల పార్టీప్రతిష్ఠ, ముఖ్యమంత్రి ప్రతిష్ఠ దెబ్బతింటున్నాయని రాజకీయవర్గాలవారు అనుకుంటున్నారు. మండలాల సమస్య, మంత్రివర్గ విస్తరణ, ముఖ్యమంత్రికి ముందు నుయ్యి వెనుక గొయ్యిలాగ తయారయ్యాయి. రాష్ట్రమంతటా కాంగ్రెస్ సదస్సులు విజయవంతంగాజరిగి తెలుగు దేశం సదస్సులు వెలవెలబోయినందువల్ల తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు రానున్న లోక్‌సభ ఎన్నికలలో పార్టీభవిష్యత్తు ఏమిటి అని చర్చించుకుంటున్నారు. శ్రీనివాసులురెడ్డి వంటి సీనియర్ మంత్రికూడా లోక్‌సభ ఎన్నికలలో కనీసం 22 సీట్లయినా గెలవకపోతే శ్రీమతి గాంధీ తెలుగుదేశం ప్రభుత్వాన్ని రద్దుచేసి తీరుతుందని ప్రకటించారంటే ఎంతగా భయపడుతున్నారో వేరే చెప్పనక్కరలేదు.

మండలాలసమస్య తమను దెబ్బతీస్తుందేమోనని భయపడుతున్న తెలుగుదేశం పార్టీవారు, గ్రామాధికారుల వ్యవస్థ రద్దువల్ల హర్షం వ్యక్తంచేస్తున్నందువల్ల ప్రజలు తమకు దూరంకారనే విశ్వాసం వ్యక్తంచేస్తున్నారు. అయితే గ్రామాధి

—తరువాత 12 పేజీలో

## పగటి వేషాలనలేముకాని....

ముఖ్యమంత్రి రామారావుగారు ఆ మధ్య ఒక వాచ్‌మేన్ ఇంట్లో భోంచేశారట; పత్రికలలో ఆ బొమ్మ రాకుండినా బాగుండేది; అంత సుందరమైన విలువైన పింగాణీప్లేట్లు వాచ్‌మేన్ ఇంట్లో ఎక్కడివి అనే ప్రశ్న పుదయించకుండా వుండేది. అట్లనే మొన్న ఇంకొక బొమ్మ పత్రికలలో వచ్చింది; రంగారెడ్డి జిల్లాలోని ఒక గ్రామంలో ఒక పేదవాడి గుడిసెలోనే ముఖ్యమంత్రిగారు దూరి కుశల ప్రశ్నలు వేసి సబ్సిడీబియ్యం వగైరాలను గూర్చి వాకబ్ చేశారట. నున్నమైన చాపమీద ముఖ్యమంత్రి, ఆయన పక్కన ఆ పేదవాడు కూర్చొని వుండటం చూస్తే పెళ్ళిచూపులకు వచ్చినట్లుంది. ఇంకొక వార్తవచ్చింది గ్రుడ్డి కుంటివాళ్ళలో కలసి ఆయన భోంచేశారట, బొమ్మకూడా వేశారు.

ముఖ్యమంత్రికి పేదవాళ్ళ మీద ప్రీతిలేదనికాదు, ఇవన్నీపగటివేషాలు సినిమా సెట్‌లని అనలేము కాని; కృత్రిమంగా, ఎబ్బెట్టుగా వున్నాయని చెప్పకతప్పదు. మెహర్బానీకి అధికార్లు ఏర్పాటుచేసే ఇటువంటి కార్యక్రమాలవల్ల ప్రతిష్ఠ తరుగుతుందే కాని, పెరగదు.

పూర్ణా వెజిటబుల్ పఫ్స్ ! పూర్ణా కప్ ఐస్‌క్రీమ్ !!

పూర్ణా కస్టమర్స్ కోరికపై
వెజిటబుల్ పఫ్స్
తయారు చేయుచున్నాము.
ఎలక్ట్రికల్ హాట్ క్యాబినెట్‌లో
వుంచినందువలన
వేడివేడిగా దొరుకుతాయి.

పెండ్లిండ్లకు, పార్టీలకు
ఆర్డర్లు తీసుకొనబడును

పూర్ణా కప్ ఐస్‌క్రీమ్
వెనిలా, పైనాపిల్
టూటీ ఫ్రూటీ, పిస్తా
రుచులలో తయారుచేయుచున్నారు.
అతి త్వరలో
పూర్ణా ఫ్యామిలి ఐస్‌క్రీమ్ కేక్
ప్రవేశ పెట్టుచున్నాము.

గమనిక:- కూల్‌డ్రింక్ షాపులకు 1 కిలో ఐస్‌క్రీమ్ కొన్న యెడల ప్రత్యేకమైన రేటుతో యివ్వబడును.

కె. ప్రభాకరరావు, బి. కాం.,
మేనేజింగ్ పార్టనర్
పూర్ణా బ్రెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ
నెల్లూరు ఫోన్: 3496

మెళకువగా సేద్యంచేస్తే అన్నీ లాభమే!

# అరటిలో ఆరు రకాలు

నెల్లూరుజిల్లాలో దాదాపు 3వేల ఎకరాల్లో అరటితోటలు పెంచుతున్నారు. వీటిని ఎక్కువగా ఇందుకూరుపేట, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, కోట మండలాలో పండిస్తున్నారు. కొందరు మూడేళ్ళ కొకసారయినా ఈ పంట వస్తుండడంతో అరటితోటల విస్తీర్ణం పెరుగుతోంది. క్రిందకనబరచిన మెళకువలు పాటిస్తే మంచి దిగుబడి సాధించవచ్చును.

## పండ్ల రకాలు

**కర్పూర చక్కెరకేళి (పూవన్):**

దీనిగెలలు పెద్దవిగానుండి 10-15 కిలోల బరువుంటాయి, గెలకు 150 నుండి 200 కాయలుంటాయి. 12 13 నెలల్లో పంటకు వస్తుంది. నిలువ ఉంచినప్పటికీనూ తొందరగా చెడిపోకుండా సాగ వంకమైన భూమిలో ఎంత నీటిఎద్దడి నైనా తట్టుకుంటుంది.

**అమృత పాణి (రస్తాలి):**

ఇది పొడుగురకం. గెల 12-15 కిలోల బరువు కలిగి వుంటుంది 14-15 నెలల్లో పంటకు వస్తుంది. ఎక్కువ కాలం నిలువ ఉంచడానికి వీలుఉండదు. పండిన వెంటనే పండ్లు గెలనుండి రాలి పోవడం జరుగుతుంది. పనామాతెగులు దీన్ని ఎక్కువగా నాశనం చేస్తుంటుంది.

**తెల్ల చక్కెరకేళి:**

ఇది తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో పండిస్తున్నారు; గెల చిన్నది. 8-10 కిలోల బరువు కలిగి ఉంటుంది. కాని మంచి రుచి, సువాసన కలిగి ఉంటుంది. రవాణాకు చాలా అనుకూలం. 13-14 నెలలలో పంటకు వస్తుంది. విదేశాలకు ఎగుమతి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

బసరాయి, వామనకేళి (పొట్టి పచ్చ అరటి): ఇది 10-12 నెలలలో పంటకు వస్తుంది. గెల 8-11 కిలోల బరువు కలిగివుంటుంది ఆకుమచ్చ తెగులను తట్టుకోలేదు. పనామా తెగులు ఆశిస్తుంది. ఇది ఇతరదేశాలకు ఎగుమతి చేయబడుతుంది.

ఆర్. పద్మనాభం
వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్

**పెద్ద పచ్చఅరటి:**

రాయలసీమలో పండించబడుతూంది. ఇది పైరకాలకన్నా పొడుగైంది. 12-13 నెలల్లో పంటకు వస్తుంది. ఏ వాటుతెగులు దీనిని ఆశించదు. ఇది కూడా ఇతరదేశాలకు ఎగుమతి చెయ్యబడుతూంది.

## కూరల రకం

**ఏనుగుబొంత:**

అమృతపాణివలె పొడవు రకం. గెల 15-20 కిలోల బరువు కలిగిఉంటుంది. 13-15 నెలల్లో పంటకు వస్తుంది.

**బూడిద బొంత:**

గెల 12-15 కిలోల బరువు కలిగి వుంటుంది. 13-14 నెలల్లో పంటకు వస్తుంది.

**నాటుకాలము:**

(1) తొలకరినాట్లు- జూన్- జూలై (2) శీతాకాలపునాట్లు- నవంబరు- డిసెంబరు. కోస్తా ఆంధ్ర ప్రాంతంలో ఎక్కువగా పండుతూంది.

## నేలలు

భూసారం తగినంత నీటివసతి కలిగి కట్టిననీరు యింకిపోవు గుణంతోపాటు తగినంత సేంద్రియ పదార్థంగల నేలలు అనుకూలం. సారవంతమైన ఒండ్రు నేలలు శ్రేష్ఠం. ఎక్కువ లోతుగల నేలలు అవసరంలేదు.

## నాటుట

రెండు లేక మూడునెలల వయసుగల పిలకలను బి. హెచ్. సి. 50 శాతం మందును 18 లీటర్ల నీటిలో 30 గ్రాముల

—కొనవ 11 వ పేజీలో



# విషనాగులతో సహజీవనంచేసే సాహసి

కోడెత్రాచు, కట్లపాము, రక్తపింజర, మిన్నాగు వాటిపేర్లు వింటేనే భయపడే వాళ్ళెంతమందో మనలో! ఇట్లాంటి 400 రకాలపాముల మధ్య సీలుచెయ్యబడ్డ గదిలో నెలరోజులు గడుపుతున్నాడు రాబర్ట్ జాన్ (22) అనే సాహసి. కోఆపరేటివ్ బ్యాంకు ఆవరణలో జనవరి 31 నుంచి ఈ ప్రదర్శన ప్రారంభమైంది. ఇంతకుముందు మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో 46 రోజుల 'సర్ప యాగం' నిర్వహించి తెంపవ ప్రపంచ రికార్డు నెలకొల్పాడట ఈ యువకుడు. మొదట రికార్డు 120 రోజులు పాములతో గడిపిన దొంబివట.

ఈనర్సరాజు పేటకుచెందిన ఆనంద్ బిల్ గణేశన్ (40) బృందంలోని యువకుడు ఆనంద్‌బిల్ గత 15 సంవత్సరాలుగా పాముల్ని సేకరిస్తున్నాడట పూనాలో ఒక స్నేక్ పార్కును కూడా నడుపుతున్నాడితను. రాబర్ట్ జాన్ నీ అందరూ ఆనంద్‌బిల్‌గా అనుకోవడంతో ఆ పేరుతోనే పత్రికలు దర్శనమిస్తున్నాడట.

మనలో పాములంటే కించిత్ భక్తి విపరీతమైనభయమూ వీటితో పెనవేసుకొన్న పవాంతమూ మూఢనమ్మకాలు వున్నాయి. ఈ పాములకు సంబంధించి భయాల్ని, అపోహల్ని మూఢనమ్మకాల్ని రోగగొట్టడానికీ కూడా తనప్రదర్శన ఎంతగానో పనికొస్తుందంటాడు ఆనంద్ బిల్. మొత్తం 400 జాతుల పాముల్లోను విషపూరితమైనవి అతియాలే కంటే అందులోనూ ప్రమాదకరంగా చెప్పబడుతున్న త్రాచు (ఇండియన్ కోబ్రా), కట్లపాము (కామన్ క్రైట్), రక్తపింజర (రస్సెల్స్ వైపర్), మిన్నాగు (సా స్కేల్డ్ వైపర్) మాత్రమేనట. మిగిలిన పాములు ఏమాత్రమూ ప్రమాదకరమైనవి కావంటాడు ఆనంద్‌బిల్. వీటిలోని దేనికరిస్తే

రంగారావ్

ఎంత 'ప్రమాద'మో ఈ మిగిలిన పాములు కాటువేసినా అంతేనట. పాము కాటు నుంచి మంత్రాలతో తంత్రాలతో బయటపడ్డ వాళ్ళందరూ ఈ రకమైన పాములు కరచిన వాళ్ళే నంటాడితను. అదే విషపూరితమైన పాములు కనుక కాటు వేస్తే చేయవల్సిన ప్రథమచికిత్స వెంటనే చేసి యాంటివెనమ్ ఇంజెక్షన్ ఇస్తే పాము విషంవల్లమాత్రం మరణం సంభవించదంటాడు ఆనంద్‌బిల్. పాము కరచిన తర్వాత దాని విషంవల్లకాక, భయంవల్ల గుండె ఆగి మరణించేవారి సంఖ్య ఎక్కువని తేలిందట. ఆనంద

—కొనవ 11 వ పేజీలో








అధీకృత డీలరు:
సాయినాథ్ & కంపెని
ESTD. 1939 నెల్లూరు ఫోన్: 5078

# సారాయి అంగళ్ల అరాచకంలో కావలిటౌన్!

[illegible]

## జిల్లా వార్తలు

[illegible]



26 న: కోవూరులో ఉచిత దంత చికిత్సా శిబిరంలో రోగులకు పరీక్ష చేస్తున్న డాక్టరు కోదండరెడ్డి (వార్త 7 పేజీలో)

[illegible]

—కొరవ 7 వ పేజీలో

# ఉపాధికోసం యిచ్చిన కోళ్లఫారాలు ఉపయోగపడకుండాపోతున్నాయి!

[illegible]

## బుజబుజనెల్లూరు ఉదాహరణ చాలు!

[illegible]

—కొరవ 7 వ పేజీలో


శ్రీ వేదగిరి లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం
నరసింహులకొండ

లక్ష తులసి పూజామహోత్సవ
ఆహ్వానము

భీష్మ ఏకాదశి పర్వదినము

13-2-84 తేది సోమవారం ఉదయం 7 గంటల నుండి
పంచామృతాభిషేకము తర్వాత లక్ష తులసిపూజ సా॥ కళ్యాణం
రాత్రి బంగారు గరుడసేవ
గిరి ప్రదక్షిణ ఉత్సవము జరుపబడును భక్తులెల్లరు
విచ్చేయ ప్రార్థన

ఉభయకర్త.
శ్రీమతి మావులూరి ఈశ్వరమ్మ
కలిగెంపాలెం.

ఎ. పాపయ్య
కా. ధర్మకర్త / కార్యనిర్వాహణాధికారి





నీ కీర్తి పతాక
క్రీడాలోకంలో
రెపరెపలాడ తుందని
నా విశ్వాసం



సింహపురి రాజకీయాకాశంలో
ధృవతారగా వెలుగొందుతున్న
ఆనం రామనారాయణరెడ్డి ఎం.ఎల్.ఎ.
క్రీడామండలి అధ్యక్షుడుగా
నియమింపబడిన సందర్భంలో
నా హార్దిక శుభాకాంక్షలు

వేనాటి రామచంద్రారెడ్డి
చేర్మన్-వెంగళమ్మ దేవస్థానం
ఉపాధ్యక్షుడు
పంచాయితీసమితి సూళ్ళూరుపేట



సర్వేపల్లి ఫ్యాక్టరీ [illegible] ఘనంగా [illegible]. ఆ సందర్భంగా ఫ్యాక్టరీ తరఫున నెల్లూరు టౌన్‌హాల్‌కు సోలార్ గడియారం బహూకరించారు. ఆ బహుమానాన్ని మునిసిపల్ చైర్మన్ శ్రీరామ్ మాల్ కొండయ్యగారికి ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. ఓబుల్‌రెడ్డిగారు బహూకరిస్తున్నారు.

# జిల్లావార్తలు

(5 వ పేజీ తరువాయి)

వాళ్ళు [illegible] ఆవరణంలో అర్ధభాగం [illegible]

## కోవూరు ఉచిత దంతవైద్యం

కోవూరు స్టేట్ బ్యాంక్ [illegible] వృద్ధి శాఖ గ్రామోదయ పథకం క్రింద 28 తేదీ చెన్నూరు ఎలిమెంటరీ పాఠశాలలో ఉచిత దంతవైద్య శిబిరం నిర్వహించింది. దంతవైద్య నిపుణుడు డాక్టర్ ఇ. కొండారెడ్డి 78 మందిని పరీక్షించి, 14 మందికి చికిత్సచేశారు.

ఈ సందర్భంగా పిల్లలకు జరిగిన ఆటలపోటీలో గెలుపొందినవారికి బ్యాంకు మేనేజరు శ్రీ లక్ష్మీనారాయణరావు బహుమతులు అందించారు.

## దంటుపాళెం దౌర్జన్యం

ఆత్మకూరు తాలూకా [illegible] పంచాయతీకి చెందిన దంటుపాళెం 20 తేదీన ఎలిమెంటరీస్కూలు టీచరు శ్రీ సి.హెచ్. రామశాస్త్రిని ఆ గ్రామానికి చెందిన వెంకటకృష్ణయ్య అనే వ్యక్తి కర్రతో తలమీద బలంగా కొట్టారట. పాపం, అయ్యవారికి మంచిదెబ్బ. పిల్లకాయలకు మధ్యాహ్నభోజనం సరిగా పెట్టడంలేదేమని ఆ వెంకటకృష్ణయ్య జీతన్ని అడిగారట. "అయ్యా అది నాకేమన్నా తెలుసా, సర్పంచ్‌గార్ని అడగండి" అని టీచర్ చెప్పినా, వెంకటకృష్ణయ్య ఆయనపై చేయిచేసుకొన్నారట.

వెంకటకృష్ణయ్యను అరెస్టు చేసి బెయిల్‌మీద వదిలారు.

మధ్యాహ్న భోజనం సర్పంచ్ బాధ్యత; జీతన్ని దబాయించడమేమిటి? పైగా దెబ్బ చేసుకోవడం కూడానా?

—మరికొన్ని 12 వ పేజీలో

## కోళ్లఫారాలు

(6 వ పేజీ తరువాయి)

యట. అందువల్ల [illegible] పరిస్థితులలో గుడ్లు [illegible] జరుగుతుంది. మందులు సక్రమంగా ప్రవేశం చేసినప్పుడే, ఈ పరిస్థితి ఏర్పడేదే కాదని అంటున్నారు.

పైగా ఈ పథకం నిరుద్యోగులైన యువకులకు ఉద్దేశించిందైతే, ఇందులో ఉద్యోగాలు చేసుకుంటున్నవారు కొందరు కోళ్ళఫారాలు సంపాదించారట. ఒకరు నెల్లూరు స్పిన్నింగ్‌మిల్లులో ఉద్యోగి అట; అతనికి ఈ కాంప్లెక్స్‌లో కోళ్ళ ఫారం వుందట. కొంతమంది సంపన్నులు బినామీగా ఫారాలు నడుపుతున్నారట. వీళ్ళవల్ల పేదవారికి అన్యాయం జరుగుతూందని ఫిర్యాదు చేస్తున్నారు.

ఇటీవల దాదాపు 600 కోళ్ళు [illegible] పోయాయి. [illegible] కోళ్ళను లారీలో ఎక్కించుకొని పోయారట [illegible] కొందరి మధ్దతు వుందని అంటున్నారు.

మొత్తమ్మీద నిరుపేద నిరుద్యోగులకు జీవనోపాధి కల్పిస్తామని ఆశించిన ఈ కోళ్ళఫారాలు వారిని అప్పుల్లో ముంచేస్తున్నాయి. బాగుపడ [illegible] చెడి [illegible] చేస్తున్నాయి. గుడ్లుపెట్టడం ఎందుకు తగ్గిపోయిందో విచారించి, అందుకు తగిన చర్యతీసుకొని, ఈ కోళ్ళఫారాలను బాగుపరచకపోతే వాటిమీద పెట్టిన డబ్బు అంతా వ్యర్థంకావడమేకాక, నిరుద్యోగులైన యువకులకు నిరాశానిస్పృహలు చోటుచేసుకొంటాయి.

## పంచాంగం

### మహూర్తములు

ఫిబ్రవరి 18, 19, 23, 26, 28 తేదులలో వివాహ, మరియు గృహవాస్తు శుభకార్యములు చేయవచ్చును.

### ఫిబ్రవరి తిధులు

11 శని నవమి సా 4-21 గం. వ.
12 ఆది దశమి వ, 3-43 గం. వ.
13 సోమ ఏకాదశి వ, 2-31 గం. వ.
14 మంగళ ద్వాదశి వ, 12-58 గం.వ.
15 బుధ త్రయోదశి వ, 11-08 గం.వ.
16 గురు చతుర్దశి వ. 9-00 గం. వ.
17 శుక్ర పూర్ణిమ ఉ. 6-52 గం. వ,
బహుళ పాడ్యమి తె, 4-38 గం.వ,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

వీడియో SERVICE
NV 300. NV 330. NV 340. NV 370
NV 777, NV 7200
Contact : Phone : 5725
Digital Data Corporation
Police Office Road.
Dargamitta, Nellore-524 003

## ప్రేమాంజలి



మా మిత్రుడు

పుచ్చలపల్లి వెంకటరమణారెడ్డి

12-1 84 తేది రాత్రి 10-45 గంటలకు మద్రాసులో స్వర్గస్తులైనారు. ఆ ప్రేమాస్పదునికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.

అల్లంపాటి సీతారామరెడ్డి,
అల్లూరు.

నెల్లూరు నగరానికే వన్నెతెచ్చేవిధంగా నిర్మింపబడిన మధుశాల

bd black dog
A/C BAR & RESTAURANT

శుభాకాంక్షలు

బ్లాక్ డాగ్ A.C
బార్ & రెస్టారెంట్
జొన్నలగడ్డవారివీధి - నెల్లూరు ఫోన్: 5559

ప్రారంభోత్సవ శుభసందర్భమున మా హృదయపూర్వక శుభాకాంక్షలు

సాయినాథన్ & కో
బాబు ఎలక్ట్రానిక్స్
బాబు & జాబు ఏజన్సీస్
నెల్లూరు

